ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 04.02.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ రోజు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం పై చర్చ కొనసాగుతోంది.

2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 7, 8 తేదీల్లో మలేషియాలో పర్యటిస్తారు.

3. భారత అమెరికా వాణిజ్య ఒప్పందంలో వ్యవసాయం ఎరువుల వంటి రంగాలలో మన దేశ ప్రయోజనాలు కాపాడేందుకు అన్ని జాగ్రత్తలు వహించామని కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ చెప్పారు.

4. అండర్ 19 వన్డే క్రికెట్ ప్రపంచ కప్ టోర్నమెంట్ లో రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఈరోజు ఆఫ్ఘనిస్తాన్ భారత్ కు 311 పరుగుల విజయలక్ష్యాన్ని నిర్దేశించింది.

---------------------------

**FUR REV LS - MOTION OF THANKS**

పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ రోజు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం పై చర్చ కొనసాగుతోంది. లోక్‌సభలో ఈరోజు మూడో రోజు కార్యకలాపాలు కూడా అంతరాయాలతో సాగాయి. కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ తదితర ప్రతిపక్షాలు అమెరికా–భారత్ వాణిజ్య ఒప్పందం చైనాతో సరిహద్దు సమస్యలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనితో లోక్‌సభ మూడు సార్లు వాయిదా పడగా, చివరకు రేపటికి వాయిదా వేశారు. మూడోసారి వాయిదా

అనంతరం సాయంత్రం 5 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనప్పుడు, కాంగ్రెస్, టీఎంసీ సహా ఇతర ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సభ సజావుగా నడవనివ్వాలని స్పీకర్ పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఇదిలా ఉండగా, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ కొనసాగింది. అయితే ప్రతిపక్షాల గండగరగోళం కారణంగా సభను రేపు ఉదయం 11 గంటలకు వాయిదా వేశారు. అంతకుముందు రెండోసారి వాయిదా అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు సభ ప్రారంభమైనప్పుడు, టీడీపీకి చెందిన జీఎం బాలయోగి ధన్యవాదాల తీర్మానానికి మద్దతు తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగం సంస్కరణలు, దీర్ఘకాలిక పోటీ సామర్థ్యంపై ఆధారపడి దేశానికి స్పష్టమైన, ఆత్మవిశ్వాసభరితమైన భవిష్య ప్రణాళిక అందిస్తుందని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో 25 లక్షల ఉద్యోగాల కల్పన, ఐటీ సేవలు గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల ద్వారా కోటి మందికిపైగా భారతీయులకు ఉపాధి కల్పించిన అంశాలను రాష్ట్రపతి ప్రసంగం ప్రస్తావించిందని చెప్పారు. చర్చలో పాల్గొన్న బీజేపీ నేత నిశికాంత్ దూబే కూడా ధన్యవాదాల తీర్మానానికి మద్దతు తెలుపుతూ, కాంగ్రెస్ పాలనలో అవినీతి జరిగిందని విమర్శించారు. మాజీ ప్రధానమంత్రులు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీకి సంబంధించిన పుస్తకాల ప్రస్తావన చేసినప్పుడు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఇప్పటికే తీర్పు ఇచ్చారని పేర్కొంటూ, కేవలం ధన్యవాదాల తీర్మానంపైనే మాట్లాడాలని స్పీకర్ ఆయనను సూచించారు. విపక్షాల హంగామా కొనసాగడంతో సభను సాయంత్రం 5 గంటల వరకు వాయిదా వేశారు.

మొదటి వాయిదా అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు సభ ప్రారంభమైనప్పుడు కూడా ప్రతిపక్ష సభ్యులు వివిధ అంశాలపై నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. దీనిపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, సభ్యులు సభ గౌరవాన్ని కాపాడాలని కోరారు. ఇలాంటి ప్రవర్తన ప్రజాస్వామ్యాన్ని ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ఆయన అన్నారు. ఇదే సమయంలో, వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ భారత్–అమెరికా

వాణిజ్య ఒప్పందంపై ప్రకటన చేశారు. ముఖ్యంగా వ్యవసాయం, పాడి రంగాల వంటి కీలకమైన రంగాల్లో భారత్ తన ప్రయోజనాలను విజయవంతంగా కాపాడుకున్నట్లు ఆయన చెప్పారు. స్పీకర్ పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రతిపక్షాలు నినాదాలు కొనసాగించడంతో, సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.

అంతకుముందు ఉదయం సభ ప్రారంభమైనప్పుడు ప్రశ్నోత్తరాల సమయాన్ని స్పీకర్ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజనపై ప్రశ్నకు వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజాపంపిణీ శాఖ సహాయ మంత్రి నిముబెన్ బంభానియా సమాధానం ఇవ్వడానికి ప్రయత్నించారు. అయితే ప్రతిపక్షాల ఆందోళన కారణంగా ఆమె సమాధానాన్ని పూర్తిచేయలేకపోయారు. ప్రతిపక్షాల ప్రవర్తనపై స్పీకర్ ఓం బిర్లా ఆందోళన వ్యక్తం చేస్తూ, సభ సజావుగా నడవనివ్వాలని కోరారు.

**NSD**

------------------------

**REV RS - MOTION OF THANKS**

రాజ్యసభలో కూడా ఈరోజు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చను తిరిగి ప్రారంభించారు. ఈ చర్చలో పాల్గొన్న కేంద్ర మంత్రి, సభా నాయకుడు జేపీ నడ్డా మాట్లాడుతూ, రాష్ట్రపతి ప్రసంగం భారత్ అభివృద్ధి గాథను ప్రతిబింబించిందని, అది ఎంతో ప్రేరణాత్మకంగా ఉందని అన్నారు. ఆ ప్రసంగం అమృత్‌కాల్ స్ఫూర్తిని ప్రతిఫలింపజేస్తూనే, నరేంద్ర మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను కూడా స్పష్టంగా తెలియచెప్పిందన్నారు.

**[S/B-JP NADDA-16 SECS]**

ఒకప్పుడు 'ఫ్రాజైల్ ఫైవ్' ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్న భారత్, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మారిందని జేపీ నడ్డా తెలిపారు. సంస్కరణలు (రిఫార్మ్), పనితీరు (పర్ఫార్మ్), పరివర్తన (ట్రాన్స్‌ఫార్మ్) అనే

దృక్పథంతో ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. శతాబ్దాల నాటి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను రాష్ట్రపతి ప్రసంగం ప్రస్తావించిందని, అలాగే 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా సాగుతున్న ప్రయాణాన్ని కూడా ప్రముఖంగా ప్రస్తావించారని చెప్పారు. పాలనలో పారదర్శకత తీసుకురావడానికి కాంగ్రెస్ ఆర్టీఐ చట్టాన్ని తీసుకొచ్చిందని ఖర్గే గుర్తుచేశారు. మణిపూర్‌లో హింసకు సంబంధించి కూడా కేంద్రం ప్రజలకు భద్రత కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. రాజ్యసభలో చర్చ కొనసాగుతోంది.

**NSD**

------------------------

**PM MALAYSIA VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 7, 8 తేదీల్లో మలేషియాలో పర్యటిస్తారు. మలేషియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రాహీం ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానమంత్రి మోదీ మలేషియాలో పర్యటించడం ఇది మూడో సారి కాగా, 2024 ఆగస్టులో భారత్–మలేషియా ద్వైపాక్షిక సంబంధాలను 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం'గా ఉన్నతీకరించారు. ఈ పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి మోదీ మలేషియా ప్రధానమంత్రిత్వ ద్వైపాక్షిక చర్చలు జరపనున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే ప్రవాస భారతీయులు పరిశ్రమలు, వ్యాపార రంగ ప్రతినిధులతో కూడా ఆయన సమావేశం జరుపుతారు.. ప్రధానమంత్రి పర్యటనతో పాటుగా 10వ భారత్–మలేషియా సీఈఓ ఫోరమ్ కూడా నిర్వహిస్తారు. భారత్ మలేషియా దేశాలు చారిత్రక, నాగరికతా సాంస్కృతిక అనుబంధాలపై ఆధారపడిన దీర్ఘకాల మైత్రి పంచుకుంటున్నాయని ఆకాశవాణి ప్రతినిధి తెలిపారు. ప్రపంచంలో మూడవ అతిపెద్దదైన 29 లక్షల మంది భారతీయ సంతతికి చెందిన వారి జనాభా మలేషియాలో ఉండటం వల్ల ఈ సంబంధాలు మరింత బలోపేతం అయ్యాయి.

**NSD**

-----------------------

**RS-PIYUSH GOYAL**

కేంద్ర వాణిజ్య  పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంలో ఎరువులు, వ్యవసాయం వంటి సున్నిత రంగాల ప్రయోజనాలను భారత ప్రభుత్వం సమగ్రంగా కాపాడిందని స్పష్టం చేశారు. రాజ్యసభలో ప్రకటన చేస్తూ పీయూష్ గోయల్ మాట్లాడుతూ, ఈ ఒప్పందం చిన్న  మధ్యస్థ వ్యాపారులు, ఎంఎస్ఎంఈలు, పారిశ్రామికవేత్తలు, నైపుణ్య కార్మికులు  పరిశ్రమలకు కొత్త అవకాశాలను అందిస్తుందని తెలిపారు. ఈ ఒప్పందం తయారీ రంగాన్ని బలోపేతం చేయడంలో, ఉపాధి అవకాశాలను విస్తరించడంలో  ఆర్థిక వృద్ధికి ఊతమివ్వడంలో ప్రేరక శక్తిగా పనిచేస్తుందని, అలాగే రెండు దేశాలకు కొత్త వ్యాపార మార్గాలను తెరుస్తుందని ఆయన చెప్పారు.

**S/B - PIYUSH GOYAL**

**NSD**

-----------------------

**ECI WB**

పశ్చిమ బెంగాల్, అసోం, కేరళ, తమిళనాడు  పుదుచ్చేరి రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పరిశీలకులుగా నియమించేందుకు సంబంధించి, ఫిబ్రవరి 5  6 తేదీల్లో న్యూఢిల్లీలో నిర్వహించనున్న బ్రీఫింగ్ సమావేశానికి పిలిపించబడిన 25 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల విషయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి మినహాయింపు ఇవ్వాలన్న అభ్యర్థనను భారత ఎన్నికల కమిషన్ తిరస్కరించింది. ఇదివరకే, పరిశీలకులుగా నియమించేందుకు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల జాబితాను పంపించాలని ఎన్నికల కమిషన్ పలుమార్లు కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని గుర్తు చేశారు. దీంతో కమిషన్ స్వయంగా నిర్ణయం తీసుకుని, పశ్చిమ బెంగాల్ హోం సెక్రటరీ జగదీశ్ ప్రసాద్ మీనా

సహా సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో కూడిన జాబితాను సిద్ధం చేసింది. ఇదిలా ఉండగా, మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బూత్ లెవల్ అధికారులను బెదిరిస్తోందని బీజేపీ ఈరోజు ఆరోపించింది. న్యూఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కసరత్తు పేరుతో బీఎల్ఓలను తప్పుడు పత్రాలను సిస్టమ్‌లో అప్‌లోడ్ చేయాలని తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు బలవంతం చేస్తున్నారని ఆరోపించారు.

**NSD**

------------------------

**EVE U19-CRICKET**

అండర్-19 వన్డే క్రికెట్ ప్రపంచకప్‌లో రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లో, 311 పరుగుల విజయ లక్ష్యాన్ని చేధించే ప్రయత్నంలో భారత్, అఫ్గానిస్థాన్‌పై 29 ఓవర్లలో 2 వికెట్లకు 224 పరుగులు చేసింది. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అఫ్గానిస్థాన్, నిర్ణీత 50 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 310 పరుగులు చేసింది. సెమీఫైనల్స్ విజేత శుక్రవారం జరిగే ఫైనల్ పోరులో ఇంగ్లాండ్‌తో తలపడనుంది.

**NSD**

------------------------

**SANJIO::HC EPP 04.02.26**

**FUR REV LS - MOTION OF THANKS**

The proceedings in the Lok Sabha today marred on the third consecutive day of the start of discussion on the motion of thanks to the President's address to the joint sitting of the Parliament. Opposition parties including Congress, DMK, TMC and others raised slogans against the

government over the US-India trade deal and border issues with China. The Lok Sabha witnessed three adjournments before being finally adjourned for the day.

When the House assembled at 5 PM after the third adjournment, opposition parties including Congress, TMC and others trooped into the well raising slogans against the government. The Presiding Officer urged the protesting members to allow the House to function, but in vain. Meanwhile, the House resumed discussion on the motion of thanks on the President's address. The Presiding Officer called PP Chaudhary to speak on the motion of thanks, but he could not complete his speech due to the opposition's uproar. Amidst the pandemonium, the Chair adjourned the House for the day to meet again at 11 AM tomorrow.

Earlier, when the House assembled at 2 PM after the second adjournment, GM Balayogi of TDP supported the motion of thanks saying the President's address presents a confident national roadmap rooted in reforms, inclusions and long term competitiveness. He said, the President's address highlights the creation of 25 lakh jobs in the electronics manufacturing sector and the engagement of more than one crore Indians across the IT services and global capability centres. Participating in the discussion, Nishikant Dubey of BJP supported the motion of thanks and raised the issue of corruption during the Congress rule. When he made reference about the books related to former Prime Ministers Jawaharlal Nehru and Indira Gandhi, the Presiding Officer asked Mr Dubey to speak only on motion of thanks as the Lok Sabha Speaker Om Birla has given ruling in the matter. Amidst Opposition uproar, the Chair adjourned the House till 5 PM.

When the House assembled after the first adjournment at 12 noon, the opposition members again started sloganeering over the various issues and trooped into the well. Lok Sabha Speaker Om Birla expressed concern over the behaviour of the protesting members and urged them to maintain the decorum of the House. He said, such behaviour will weaken the democracy and trust of the people. Meanwhile, Commerce and Industry Piyush Goyal made a statement on India-US trade deal. He said, India has been able to successfully safeguard its interests in sensitive sectors particularly agriculture and dairy. Despite, Mr. Birla's repeated appeal, the opposition members continued with their sloganeering following which the House was adjourned till 2 PM.

Earlier, when the House assembled for the day, Lok Sabha Speaker

Om Birla took up Question Hour in which Union Minister of State for Consumer Affairs, Food and Public distribution Nimuben Bambhaniya tried to reply to a question on Pradhan Mantri Garib Kalyan Anna Yojana, but she could not complete her reply following opposition uproar. Mr. Birla expressed concern over the conduct of the opposition members and appealed to allow the House to function. He urged members to maintain dignity and decorum in the House and allow other members to speak during Question Hour. The opposition members continued with their protest leading to the adjournment of the House till 12 noon.

**<><>Bhupendra/Anand/Dipendra/ MAIL/ 1730**

**SANJIO::MEENU EP-I 04.02.26**
**REV. LS - MOTION OF THANKS**

The Lok Sabha has been adjourned for the day following opposition parties' ruckus in the House over various issues. When the House assembled at 5 PM after the third adjournment, opposition parties including Congress, TMC and others trooped into the well raising slogans against the government. The Presiding Officer urged the protesting members to allow the House to function but in vain. Meanwhile, the House resumed discussion on motion of thanks on President's address. Amidst the pandemonium, the Chair adjourned the House for the day to meet again at 11 AM tomorrow.

**<><><>Bhupendra/Anand/Dipendra/1711**

**SANJIO EP-II**
**04.02.2026**

**EVE U19-CRICKET**

In the Under-19 ODI Cricket World Cup, chasing the target of 311 runs, India were ______ for ______ in ______ overs against Afghanistan in the second semifinal match at Harare in Zimbabwe. Earlier, electing to bat first after winning the toss, Afghanistan posted 310 runs for the loss of four wickets in stipulated 50 overs.

The winner of the Semifinals will play against England in the Summit Clash on Friday. England defeated defending champion Australia by 27-

runs in the first semifinal at Bulawayo.

The Indian team has remained unbeaten in the tournament so far. The Men in Blue are the most successful side in the history of the competition, having lifted the trophy a record five times - in 2000, 2008, 2012, 2018 and 2022 - with Australia next best on four titles. <><><>

**<<<>>>**

**SWATI/NET/CB/1742 HRS**

**SANJIO::MEENU EP-I 04.02.26**

**PM MALAYSIA VISIT**

Prime Minister Narendra Modi will pay an official visit to Malaysia from 7th to 8th February at the invitation of Prime Minister of Malaysia, Anwar Ibrahim. This would be the third visit of Prime Minister Modi to Malaysia, and the first after elevation of India-Malaysia bilateral relationship to a 'Comprehensive Strategic Partnership' in August 2024.

External Affairs Ministry said that during the visit, Prime Minister will hold bilateral discussions with his Malaysian counterpart. Prime Minister Modi will also interact with members of the Indian community, as well as industry and business representatives. The 10th India-Malaysia CEO Forum is also scheduled to be held coinciding with the visit of the Prime Minister.

Our correspondent reports that India and Malaysia share long-standing bonds of friendship, based on historical, civilisational and cultural connections. The relationship is further strengthened by the presence of a 2.9 million strong Indian diaspora in Malaysia, the third largest in the world.

The India-Malaysia relationship is multi-faceted and growing. The forthcoming visit will serve as an opportunity for both leaders to review the entire gamut of bilateral cooperation. These include trade and investment, defence, security and maritime cooperation, digital and financial technology, energy, healthcare, education, and culture.

<>**Suparna/Mail/1627 hrs**

**SANJIO::KAVITA EPP 04.02.26**

**RS-PIYUSH GOYAL**

Union Commerce and Industry Minister Piyush Goyal today clarified that the Indian government has taken care of its sensitive sector like fertiliser and agriculture in the India-US trade deal. Making a statement in Rajya Sabha, Piyush Goyal said This Agreement will provide new

opportunities to small and medium businessmen, MSMEs, industrialists, skilled workers and industries. He said the deal will act as a catalyst to strengthen manufacturing, expand employment opportunities, and propel economic growth, while unlocking new business avenues for both nations. Mr Goyal said both sides will work together to fulfill important processes related to trade agreement  and finalise the paperwork so that its full capability can be taken at the earliest. He further informed that the details of the Agreement will be announced soon after the conclusion of these processes. He also clarified that the Government  has said publicly several times that safeguarding the energy requirements of 140 Crore Indians is the biggest priority of the Modi government.  He said President Trump announced a reduction in the tariff on Indian exports to the United States to 18%, which is lower than the tariffs imposed by the United States on many competing countries. He said this will  increase India's export competitiveness in the American market.

**<<<>>> SANJEEV/1535**

**SANJIO::MEENU EP-I 04.02.26**

**ECI WB**

The Election Commission of India has rejected the exemption request of the government of West Bengal in connection with 25 IAS and IPS officers who have been called for a briefing meeting in New Delhi on 5th and 6th February for engagement as observers in the upcoming Assembly election in West Bengal, Assam, Kerala, Tamil Nadu and Puducherry.

It may be recalled that the state government earlier did not pay heed to the several request by ECI for sending the list of the senior IAS and IPS officers for the purpose of engagement as observers when the Commission voluntarily took decision and prepared the list comprising senior IAS and IPS officers including West Bengal Home Secretary Jadadish Prasad Meena.<>

**<>KALYAN LAHA/KOLKATA/MAIL/1832**